A1 TV NEWS

నేటి ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

APTEL 2023/16425

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 173 బుధవారం 24 జనవరి 2024 పేజీలు 4. వేల :4 /



## మీ బిడ్డకు ప్రజలే

# స్టార్ క్యాంపెయిన్లు

-జెండాలు జతకట్టడమే వారి ఎజెండా.. జనం గుండెల్లో గుడి కట్టడమే మీ జగన్ ఎజెండా.
-వైఎస్సార్ ఆసరా నాలుగో విడత నిధులు రూ. 6,394.84 కోట్లను విడుదల చేసిన సీఎం జగన్.
-56 నెలల పాలనలో మహిళా సాధికారతకు పెద్ద పీట వేశాం..




ఆంధ్ర ప్రగతి ఉరవకొండ జనవరి 23:
"మహిళలు బాగుంటేనే రాష్ట్రం అన్ని రంగాల్లో ముందడుగుగా నిలుస్తుంది. మన ప్రభుత్వంలో మహిళా సాధికారతకు పెద్దపీట వేశాం. 56 నెలల పాలనలో 79 లక్షల మంది డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు వైఎస్సార్ ఆసరా కింద రూ. 25,571 కోట్ల రుణాలను తిరిగి చెల్లించాం. సంక్షేమ పథకాల అమలులో లంచాలు, వివక్షకు తావులేకుండా పక్కాగా అమలు చేస్తున్నాం" అని సీఎం జగన్ అన్నారు.

వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు ఉరవకొండలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం జగన్ పాల్గొని బటన్ నొక్కి రూ. 6,394.83 కోట్ల నిధులను పొదుపు మహిళల ఖాతాల్లో జమ చేశారు. అంతకు ముందు అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. "నాలుగేళ్ల క్రితం మనందరి ప్రభుత్వం ప్రారంభించిన వైయస్ఆర్ ఆసరా అనే గొప్ప కార్యక్రమాన్ని ఈ రోజు ఇక్కడి నుంచి బటన్ నొక్కి ఆ వాగ్దానాన్ని పూర్తి చేయబోతున్నానని చెప్పడానికి మీ బిడ్డగా, మీ అన్నగా, తమ్ముడిగా చెప్పడానికి సంతోషపడుతున్నాను" అని సీఎం అన్నారు.

దేశ చరిత్రలో కానీ, మహిళా చరిత్ర కానీ, మహిళా సాధికారతకు ఇంత బాధ్యతగా మమకారంతో 56 నెలల్లో మన ప్రభుత్వం ఈ ఒక్క పథకానికే ఏకంగా అక్షరాల రూ.25,570 కోట్లు ఇచ్చామని చెప్పడానికి గర్వపడుతున్నానని అన్నారు. ఎక్కడైనా కూడా దేశం, రాష్ట్రం బాగుందని మనకు మనం ప్రశ్నించుకుంటే ఆ రాష్ట్రంలో అక్కచెల్లెమ్మలకు సంబంధించి, వాళ్ల పిల్లలకు క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ అందుతుందా? లేదా అన్న పారా మీటర్‌ను, వారి అక్షరాస్యత పెరుగుదల, వారి ఆదాయంలో వృద్ధి, రాజకీయంగా దక్కుతున్న వాటాను లెక్కేస్తే..ఆ రాష్ట్రంలో అక్కచెల్లెమ్మలు ముందంజలో ఉంటే రాష్ట్రం కూడా ముందంజలో ఉంటుందని పేర్కొన్నారు.

మిగతాది 4లో...

# ఏపీలో ఎన్నికల తేదీ ఇదే.?

## అధికారులకు సంకేతాలు ఇచ్చిన ఈసీ..!




ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 23:
ఇచ్చిన ఈసీ ఏపీలో సార్వత్రిక ఎన్నికలకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర ఎన్నికల సంఘం.. అధికారుల మార్పులు, ఓటర్ల జాబితా సవరణ, ఇతర అంశాలపై అధికారులతో పలు సమీక్షలు నిర్వహించింది. రాజకీయ పార్టీల అభిప్రాయాలను కూడా తెలుసుకుంది. మిగతా రాష్ట్రలతో పోలిస్తే ఏపీలో జమిలి ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి ఉండటంతో ఈసీ కాస్త ఎక్కువగా ఫోకస్ పెడుతోంది. ఇందులో భాగంగా ఈసారి రాష్ట్రంలో ఎన్నికలు జరిగేతేదీని సూత్రప్రాయంగా ఖరారు చేసినట్లు తెలుస్తోంది.

ఏపీలో సార్వత్రిక ఎన్నికలకు (అసెంబ్లీ మరియు పార్లమెంట్) పోలింగ్ తేదీగా ఏప్రిల్ 16ను డేట్ ఆఫ్ రిఫరెన్స్ గా తీసుకోవాలని అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం నోట్ పంపింది. ఇందులో లోక్ సభతో పాటు పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు చేస్తున్న కసరత్తులో భాగంగా ఈ తేదీని రిఫరెన్స్ గా పెట్టుకుని ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు ఈసీ సూచించింది. దీంతో ఇప్పుడు అధికారులు ఏప్రిల్ 16వ తేదీని టార్గెట్ గా పెట్టుకుని పనిచేయనున్నారు.

ఏప్రిల్ 16వ తేదీన దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు ప్రారంభించేందుకు ఈసీ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా తొలి విడతలోనే ఏపీలో ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేస్తోంది. అందుకే ఏప్రిల్ 16వ తేదీని హద్దుగా పెట్టుకుని పని చేయాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ లో జరిగే సార్వత్రిక ఎన్నికలకు ఫిబ్రవరి చివర్లో లేదా మార్చి మొదటి వారంలో షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది.

గతంలో ఏపీలో పర్యటించిన సందర్భంగా రాజకీయ పార్టీలు ఈసీని ఎన్నికల తేదీపై ఆరా తీశాయి. దీంతో ఎన్నికల సంసిద్ధత కోసం ఏప్రిల్ 16ను టార్గెట్ గా పెట్టినట్లు కేంద్ర ఎన్నికల సంఘం సంకేతాలు ఇచ్చింది. ఇప్పుడు అధికారులకు జారీ చేసిన నోట్ లోనూ అదే విషయం పేర్కొనడంతో దాదాపుగా ఇదే ఏపీలో ఎన్నికల తేదీ కావచ్చని తెలుస్తోంది

# వైసిపి చేసిన అభివృద్ధి చూడడానికి నేను సిద్ధం.. చూపించడానికి మీరు సిద్ధమా..?

## -సవాల్ విసిరిన ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి.



ఆంధ్ర ప్రగతి శ్రీకాకుళం జనవరి 23:
అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై సెటైర్లు వేశారు ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎష్ షర్మిల.. శ్రీకాకుళం జిల్లా పలాస వద్ద ఆర్టీసీ బస్సు ఎక్కిన ఆమె..బస్సులో తోటి ప్రయాణికులతో మాట్లాడారు.. ఇక, పీసీసీ చీఫ్ హోదాలో మొదటిసారి ఆమె శ్రీకాకులంలో పర్యటించారు.. ఈ సందర్భంగా బస్సులోనే మీడియాతో మాట్లాడిన ఆమె.. వైసీపీ ముఖ్యనేత వైవీ సుబ్బారెడ్డి సవాల్‌ను షర్మిల స్వీకరించారు. నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి చూడటానికి తాను సిద్ధంగా ఉన్నానని.. డేట్, టైమ్ మీరు చెప్పినా.. మమ్మల్ని చెప్పమన్నా సరే.. ఎక్కడ అభివృద్ధి చేశారో చూపించండి అంటూ సవాల్ విసిరారు.. మరోవైపు.. నాలుగేళ్ల పాలన చూసి జగన్ రెడ్డిని విమర్శిస్తుంటే.. వైసీపీ నేతలు ఫీలవుతున్నారని ఎద్దేవా చేసిన ఆమె.. సరే జగన్ రెడ్డి అంటే మీకు ఇబ్బందిగా ఉంటే.. ఇక నుంచి జగనన్న గారు అని పిలుస్తాను కౌంటర్ కౌంటర్ ఎటాక్‌కు దిగారు.

శ్రీకాకుళం జిల్లా పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మీద అభిమానం ఈనాటికీ తగ్గలేదు.. ఇప్పుడున్నది రాజశేఖర్ రెడ్డి కొడుకే.. కానీ, రాజేఖర రెడ్డి పాలన అయితే లేదని దుయ్యబట్టారు. రాజశేఖర్ రెడ్డి ప్రజల కోసం తప్పించేవారు.. రాజశేఖర్ రెడ్డి ప్రాణం పెట్టింది రచ్చబండ కార్యక్రమం కోసం.. ఏ ముఖ్యమంత్రి రచ్చబండ కార్యక్రమం చేయలేదు, రాచ్చబండ కార్యక్రమంకి వెళ్లలేదన్నారు. ఏపీ నుండి బీజేపీకి ఒక్క ఎంపీని ప్రజలు గెలిపించలేదు.. కానీ, ప్రభుత్వం మొత్తం బీజేపీ గుప్పెట్లో ఉందని వ్యాఖ్యానించారు. ఏపీ ఎంపీలు బీజేపీకి బానిసలైపోయారు.. ఇప్పుడున్న ప్రభుత్వం బీజేపీకి అమ్ముడు పోయింది అని హాట్ కామెంట్లు చేశారు.


ప్రజలకు కాంగ్రెస్ శ్రేణులు చెప్పాల్సింది ఇదే.. మీరు ఓట్లు వేసింది ఎవరికి.. కానీ, ఇప్పుడు ఏలుతుంది ఎవరు? అని ప్రజలను అడగండి అని నేతలకు సూచించారు వైఎస్ షర్మిల.. ఒక్క వాగ్దానం కూడా ఈ ప్రభుత్వం నిలబెట్టుకోలేదన్నారు. వైసీపీ, టీడీపీలు.. బీజేపీకి ఊడిగం చేస్తున్నాయి.. ఇతర పార్టీల నుండి ఎవరు వస్తామన్నా మీకు అభద్రతా భావం లేకుండా చేర్చుకోండి.. పార్టీ బేస్ ను పెంచండి అని సూచించారు. నేను శ్రమ వంచన లేకుండా పనిచేస్తాను.. పార్టీలోని ప్రతి ఒక్కరూ మనం చేయాల్సిన కృషి చేద్దాం.. కాంగ్రెస్ పార్టీని బతికించటం కాదు.. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వద్దాం అని పిలుపునిచ్చారు. ఇక, రాహుల్ గాంధీ మొదటి సంతకం ప్రత్యేక హోదా మీద పెడతామని చెప్పారని ఈ సందర్భంగా వెల్లడించారు ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల.

# ముద్రగడ మళ్లీ మనసు మార్చుకున్నారా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 23:
కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం మళ్లీ మనసు మార్చుకున్నట్టుగా కనిపిస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో కాపు ఉద్యమాన్ని మొదలుపెట్టి పెద్ద సంచలనమే సృష్టించారు.ఆ ఉద్యమాన్ని అణిచివేసేందుకు ఎన్నో రకాలుగా ప్రయత్నాలు చేసింది. ఆ సమయంలోనే ముద్రగడ కుటుంబం వేధింపులకు గురైంది. ఇక అప్పటి నుంచి టిడిపి పైన, చంద్రబాబు పైన తీవ్ర విమర్శలతో విరుచుకుపడుతూ వస్తున్న ముద్రగడ వైసీపీలో చేరబోతున్నారనే ప్రచారం జరుగుతూ వచ్చింది. దీనికి తగ్గట్లుగానే ఆయన స్టేట్మెంట్లు ఉండడం, ముద్రగడ అనేక సమస్యలపై ఏపీ ప్రభుత్వానికి లేఖలు రాయడం, దానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం తదితర పరిణామాలతో ముద్రగడ పద్మనాభం వైసిపిలో చేరడం ఖాయమని అంతా భావించారు.

ఇటీవల ముద్రగడ తాను వైసీపీలో చేరడం లేదని క్లారిటీ ఇచ్చారు. దీంతో జనసేన పార్టీలో చేరబోతున్నారనే ప్రచారం జరిగింది. స్వయంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముద్రగడ పద్మనాభం నివాసానికి వెళ్లి ఆయనను పార్టీలోకి ఆహ్వానిస్తారని జనసేన వర్గాలు కూడా పేర్కొన్నాయి. అయితే అది జరగకుండానే ముద్రగడ మనసు మార్చుకున్నట్లుగా కొన్ని సంకేతాలు వెలబడుతున్నాయి.

జనసేనలో చేరేందుకు ముద్రగడతో పాటు ఆయన కుమారుడు సిద్ధమైనా, సీటు విషయంలో సరైన క్లారిటీ లేకపోవడం, ఇదే విషయంపై పవన్ కళ్యాణ్ ను ముద్రగడ ప్రశ్నించగా... చంద్రబాబు నుంచి క్లారిటీ వచ్చిన తర్వాత చెబుతానని ముద్రగడకు చెప్పారట.




సీఎం పదవి విషయంలోనూ పవన్ ను ముద్రగడ ప్రశించారట. ముఖ్యంగా పవన్ కు ముఖ్యమంత్రి పదవి విషయంలో ముద్రగడ క్లారిటీ కోరగా.. చంద్రబాబు నుంచి స్పష్టమైన హామీ రాలేదని, ప్రభుత్వంలో భాగస్వామ్యం అవుతామని, సీఎం పదవి షేరింగ్ విషయంలో ఇంకా ఏ క్లారిటీ లేదని చెప్పడంపై ముద్రగడ అసంతృప్తి చెందారని టిడిపి, జనసేన పొత్తు ధర్మం ప్రకారం కాపులంతా ఐక్యంగా పనిచేసే టిడిపి అభ్యర్థులకు సహకరించాల్సి ఉంటుందని పవన్ చెప్పారట. అయితే గెలిచిన తర్వాత కాపులకు అధికారం లేకుండా చంద్రబాబుకే దక్కాలంటే అందుకు తాను సిద్ధంగా లేనని ముద్రగడ తేల్చి చెప్పారట. సీటు విషయంలోను, సీఎం పదవి విషయంలోనూ అన్నిటికీ చంద్రబాబు పై ఆధారపడితే అసలు పార్టీ ఎందుకని పవన్ ముద్రగడను ప్రశ్నించినట్లుగా ప్రచారం జరుగుతుంది. అయితే ఈ విషయంలో అధికారికంగా ఏ క్లారిటీ లేకపోయినప్పటికీ, జనసేనలో చేరే విషయంలో ముద్రగడ ఇంకా ఆలోచనలోనే ఉన్నారని, జనసేన లో చేరినా టీడీపి అధినేత చంద్రబాబు కనుసన్నల్లోనే పనిచేయాల్సి ఉంటుందని, అందుకే ముద్రగడ జనసేన లో చేరే విషయంలో ఇంకా ఏ నిర్ణయానికి రాలేనట్టుగా ముద్రగడ అనుచరులు కొంతమంది వ్యాఖ్యానిస్తున్నారు.

# ఎంపీ లావు రాజీనామా.. అదే బాటలో మరో వైసీపీ ఎమ్మెల్యే..?

ఆంధ్ర ప్రగతి మైలవరం జనవరి 23:
నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఇప్పటికే రాజీనామా చేశారు. వైసీపీ అధిష్టానం పై పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు వరుసగా అసమ్మతి గళం విప్పుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎంపీల స్థానాలను వైసీపీ అధిష్టానం మారుస్తోంది.మార్పులపై వైసీపీలో ఒక్కొక్కరూ వరుసగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సీఎం జగన్ తీరుపై ఆయా నేతలు మండిపడుతున్నారు. ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయులు మంగళవారం వైసీపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఎంపీ బాటలోనే మరికొంత మంది వైసీపీ కీలక నేతలు కూడా పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్టు సమాచారం. అయితే మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కూడా ఇదే బాటలో ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. అవకాశం దొరికినప్పుడల్లా ఆయన కూడా అధిష్ఠానంపై అసంతృప్తి వ్యక్తం చేస్తునే ఉన్నారు. తాజాగా వైసీపీ హై కమాండ్‌పై మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు.





ఎప్పుడు చీకటి పడుతుందా.. ఎప్పుడు తెల్లరుతుందా అని ఎదురు చూడటమే శాసన సభ్యుల పనిగా మారిందని కృష్ణప్రసాద్ వ్యాఖ్యానించారు. సంక్షేమంతో పోల్చుకుంటే అభివృద్ధిలో పోటీ పడలేకపోతున్నామని అన్నారు. అయితే వసంత కృష్ణ ప్రసాద్ కూడా పార్టీ మారతారనే ప్రచారం వైసీపీలో జోరుగా జరుగుతోంది. నాలుగున్నారేళ్లు తనకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై వైసీపీలో చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి సకాలంలో బిల్లులు రాక వైసీపీ నాయకులు ఆస్తులు అమ్ముకున్నారని హై కమాండ్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన భవిష్యత్తు ఏమిటి అనేది కాలమే నిర్ణయిస్తుందన్నారు. అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల రూపాయల పెండింగ్‌తో కాంట్రాక్టర్లు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఎమ్మెల్యే పార్టీ మార్పు ప్రచారానికి ఈ వ్యాఖ్యలు ఊతమిచ్చినట్లుగా కనిపిస్తున్నాయి.

# నంద్యాలలో శాంతి భద్రతలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలం

-హత్యలు,రేపులు,అనుమానస్పద మృతులు జరుగుతున్నా న్యాయం జరగడం లేదు.

-కానిస్టేబుల్ సురేంద్ర హత్యలో అసలైన నిందుతున్ని పట్టుకోలేదు.

-నంద్యాల అభివృద్ధి పై శిల్పా ఛాలెంజ్ కు సిద్దమ.

-ప్లేస్ ఎక్కడా..ఎప్పుడో టైం చెప్పండి. -మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 24:
నంద్యాల పట్టణంలో శాంతి పద్ధతులను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వము మరియు అధికారులు విఫలం అయ్యారని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.స్మృతివణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో శిల్పా ఛాలెంజ్ కు సిద్ధమే అని భూమా సవాల్ విసిరారు.ఈ సందర్భంగా భూమా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నంద్యాలలో హత్యలు, మానభంగాలు,అనుమానస్పద మృతులు జరుగుతున్నా అసలైన నిందితులును పట్టుకోవడంలో అధికారులు విఫలం అవుతున్నారని అన్నారు.పాండురంగాపురం లోని శిల్పా వెంచర్ లో మైనర్ బాలిక అనుమానాస్పదంగా మృతిచెందిన స్పందించకపోవడం దారుణం అన్నారు.నంద్యాల ఎమ్మెల్యే శిల్పా ,అధికారులు స్పందించాలని అన్నారు.వెంచర్లో బాలికను రేప్ చేసి,ఆత్మహత్య గా చిత్రీకరించారని ప్రచార మాధ్యమాల్లో వచ్చినా పోలీసులు సరైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.బాధిత కుటంబానికి శిల్పా కుటుంభం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కానిస్టేబుల్ సురేంద్ర హత్య కేసులో కొందరిని అరెస్ట్ చేసినా విడుదల అయ్యి దర్జాగా తిరుగుతున్నారని అన్నారు.కానిస్టేబుల్ హత్యలో అసలు సుత్రదారుడిని పోలీసులు పట్టుకోవాలని, వెనకవుండి నడిపించిన వారి వివరాలు బయటపెట్టాలని అన్నారు.యువగళం పాదయాత్రలో నారా లోకేష్ కానిస్టేబుల్ హత్య గురించి మాట్లాడినా నేటికీ సమాధానం లేదన్నారు.అబ్దుల్ సలాం కుటుంభం సెల్ఫీలు తీసుకొని ఆత్మహత్య చేసుకున్నా నేటికీ అసలైన వారిని అరెస్ట్ చేయలేదన్నారు.మున్సిపల్ ఉద్యోగి ఒకరు సెల్ఫీ తీసుకొని నా చావుకు మాజీ కౌన్సిలర్ కన్నమ్మ అంటూ సెల్ఫీ తీసుకొని మృతి చెందినా మసి పూసి మరదికాయి చేశారని అన్నారు.నాలుగేళ్లుగా నంద్యాల అభివృద్ధి పై బహిరంగ చర్చకు సిద్ధమా అని ఎన్నోసార్లు చెప్పినా స్పందించని శిల్పా నేడు ఎన్నికలు వస్తున్నాయని అభివృద్ధికి ఛాలెంజ్ అని చెప్పడం విడ్డూరంగా వుందని అన్నారు.తెలుగుదేశం పార్టీ తరుపున బహిరంగ చర్చకు సిద్ధమని,ప్లేస్ ఎక్కడో,ఎప్పుడో చెపితే సిద్ధమని భూమా సవాల్ విసిరారు.శిల్పా రవి అనుచరుడు చెంద్రాయుడు మద్యం విక్రయిస్తూ సెభ్ అధికారులకు దొరికితే కేవలం నాలుగు బాటిల్స్ చూపించడంలో మర్మం అందరికీ తెలుసన్నారు.నాలుగు బాటిల్స్ కాదు నాలుగు లోడ్లు తరలించారని,అధికారులు నిజా,నిజాలు బయటికి తీసుకొని రావాలని




అన్నారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో
టీడీపీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ మహబూబ్ వలి,కన్వీనర్ చంద్ర శేఖర్ రెడ్డి,నంద్యాల మైనారిటీ ప్రధాన కార్యదర్శి మస్తాన్ బాబా,కౌన్సిలర్ నాగార్జున,టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మద్దికెర కైలాష్,అడ్వకేట్ నరేంద్ర కుమార్ రెడ్డి,టీడీపీ సీనియర్ నాయకుడు గౌస్ భాయ్,వార్డ్ ఇంఛార్జిలు రాంపల్లె రామి రెడ్డి,అమిదెలా చందు,జియా భాయ్,బుజ్జి,గూడ శివ శంకర రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,గుద్దేటి వెంకటేశ్వర్లు,మంజుల వెంకట స్వామి,మంజుల సుబ్బారాయుడు,నసీర బేగం,వారీష్,గుర్రం లక్ష్మి,రాజ శేఖర్,మబు గుల్లి,దూదేకుల దస్తగిరి,హుస్సేన్,కమల్ బాషా, మధు,నరసింహ,బాబా ఫాక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# జయహో బీసీ బహిరంగ సభను విజయవంతం చేయండి.

-నంద్యాల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఎన్ ఎండి ఫరూక్.





ఆంధ్రప్రగతి నంద్యాల జనవరి23
తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నంద్యాల పట్టణం %డ% నంద్యాల మండలాలకు సంబంధించి "జైయహో బీసీ" కార్యక్రమాన్ని 25వ తేదీ అనగా గురువారం నాడు మధ్యాహ్నం 3గంటల నుండి ఖలీల్ థియేటర్ ప్రాంగణంలో పెద్ద ఎత్తున సభ నిర్వహించడం జరుగుతుందని,
ఈ సభను పెద్ద ఎత్తున బీసీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ ఫరూక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫరూక్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఫరూక్ క్లస్టర్, యూనిట్, బూత్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఫిరోజ్ మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో బీసీలు అణచివేతకు గురైనారని, ప్రజల సమస్యల కోసం పోరాడుతున్న బీసీ నేతలపై వేల కొద్దీ అక్రమ కేసులు బనాయించి,ముప్పుతిప్పలు పెట్టారని, అణచివేతకు గురైన బీసీలకు అండగా తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. నాడు అన్న ఎన్టీఆర్, నారా చంద్రబాబు బీసీలకు రాజ్యాధికారం ఇస్తే.. జగన్ బీసీలను బానిసలుగా చేశారు. బీసీల కోసం తెచ్చిన అనేక సంక్షేమ పథకాలు రద్దు చేసి, బీసీలకు ద్రోహం చేసిన వ్యక్తిగా జగన్ చరిత్రలో నిలిచాడు. వైసీపీ పెత్తందారీ వ్యవస్థ నుండి మన బీసీలను కాపాడుకోవాలంటే, చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరముందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే, బీసీలకు సంక్షేమంతో పాటు బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఏ వి ఆర్ ప్రసాద్, డాక్టర్ బాబాను,బీసీ నాయకులు గోవింద్ నాయుడు, బోయ రామకృష్ణ, ఉప్పరి సురేష్, విజయ గౌరీ, జిల్లెల్ల శ్రీరాములు,కౌన్సిలర్ జైనాబ్ బీ, మిద్దె హుస్సేన్, జనసేన నాయకులు విశ్వ %డ% సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# రావూస్ జూనియర్ కాలేజీలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 23:
నేతాజీ సుభాష్ చంద్ర బోస్ 128వ జయంతి వేడుకలు నంద్యాలలోని రావూస్ జూనియర్ కాలేజీలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రావూస్ కాలేజీ ప్రిన్సిపల్ సుంకయ్య పూలమాల వేసి నివాలులర్పించారు.ఈ కార్యక్రమానికి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామినేని రాజునాయుడు అధ్యక్షత వహించగా , రాయలసీమ స్టూడెంట్స్ అసోషియేషన్ (ఆర్ఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షులు బందెల ఓబులేసు , ఏపీ డెమొక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ రియాజ్ , ఎన్.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగసారి సుంకన్న , యువజన నేత మధుగౌడ్ , ఎండియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖాజా శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా నేతలు రామినేని రాజునాయుడు , బందెల ఓబులేసు , షేక్ రియాజ్ , నాగసారి సుంకన్న , మధుగౌడ్ , అబ్దుల్ ఖాదర్ , ఖాజా శ్రీనివాసులు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఈరోజు ఆ మహనీయుడికి వినయపూర్వకమైన నివాళులు అర్పిస్తున్నామన్నారు. భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో మేరునగధీరుడిగా బాసిల్లారు నేతాజీ , తన అసమాన త్యాగాలతో ఆయన భావితరాలకు ఎల్లప్పటికీ ప్రేరణగా నిలుస్తారన్నారు.
ఈ మహానుభావుడు లేకుంటే ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చేది కాదనీ , భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేసి, మరో ఛత్రపతిగా పేరొందిన నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి నేడన్నారు.
ప్రతి యువత నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకై , సమసమాజం కోసం పాటుపడాలని వారు పిలుపునిచ్చారు



# శివయ్య ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలి.

-కాళీకాంభ అమ్మవారికి బంగారు పూలతో అర్చన, శివయ్య కు అభిషేకం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 23:
రాష్ట్రంలోని ప్రజలందరికీ శివయ్య ఆశీస్సులు కలగాలని నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు.నంద్యాల పట్టణం లోని శ్రీ కాళికాంబ దేవస్థానంలో బిజేపి పట్టణ అధ్యక్షులు కశేట్టీ చంద్రశేఖర్,నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్త ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శివయ్య కు అభిషేకం, కాళికాంబ అమ్మవారికి బంగారు పూలతో అర్చన చేశారు.వేద పండితులు ఆశీర్వాదం తీసుకున్నారు.ఆలయకమిటీ చైర్మెన్ ఆరవేటి వాసు సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు అందరూ సుఖంగా ఉండాలని పూజలు చేశానని అన్నారు.కరోనా,వరదలు,వర్షాభావ పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు.శాస్త్రం ప్రకారం సంక్రాంతి నుంచి రాజకీయంగా,వ్యాపారపరంగా,వర్షాల పరంగా ప్రజలకు ఇబ్బందులు వుండవని పండితులు అంటున్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో గంగాధర్,బాలన్న తదితరులు పాల్గొన్నారు.

# ఫిరోజ్ ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు.





ఆంధ్రప్రగతి నంద్యాల,జనవరి 23:
వచ్చే సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్ అన్నారు.టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ (41) వ జన్మదిన వేడుకలను మంగళవారం తమ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పాదయాత్ర చేసి అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకుని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్న నారా లోకేష్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతకు దిక్సూచి నారా లోకేష్.

-టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 23:
రాష్ట్రంలోని యువత కు ఉపాధి కల్పనలో సంక్షేమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దిక్సూచిగా మారను న్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ అన్నారు. మంగళవారం నంద్యాలలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వ హయాంలో యువతకు తీరని అన్యాయం జరిగిందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల సంక్షేమానికి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నారా లోకేష్ ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం పార్టీ అభివృద్ధికి ఎంత దోహదం. చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు వాకా శివశంకర్ యాదవ్, నాయకులు అజ్మీర్, తిమ్మయ్య, లయన్స్ క్లబ్ సేవ ప్రగతి ప్రతినిధి పెసల శ్రీకాంత్ పోలవరం టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణ సమర్ధతపై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ

## -జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 23:
ఎన్నికల నిర్వహణ సమర్థతపై మాస్టర్ ట్రైనర్లు సంపూర్ణ శిక్షణ పొంది ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులకు శిక్షణ నివ్వాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో పోలింగ్ ప్రక్రియ వివి ఈవీఎంల పనితీరు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఐటి సంబంధిత అంశాలపై జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు (%ణూమీ%లు) మరియు అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్ల (%ూూమీ%లు) శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల సమయంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఎన్నికల నిర్వహణ సమర్థతపై పూర్తిస్థాయి శిక్షణ పొంది అసెంబ్లీ నియోజకవర్గ, మండల స్థాయిల్లోని ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులకు శిక్షణ నివ్వాలని మాస్టర్ ట్రైనర్లను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం 2023 వ సంవత్సరంలో జారీచేసిన హ్యాండ్ బుక్స్ క్షుణ్ణంగా చదవడంతో పాటు శిక్షణా తరగతుల్లో పిపిటి ద్వారా సూచించిన అంశాలను ఆకళింపు చేసుకొని ఎలాంటి సందేహాలకు తావివ్వకుండా నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ మెటీరియల్ తీసుకొని పోలింగ్ కేంద్రాలకు వెళ్లి పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించి తిరిగి రిసెప్షన్ సెంటర్లో అప్పగించేంతవరకు ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చేందుకు సిద్ధం కావాలన్నారు. జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళిక, వల్నరబిలిటీ మ్యాపింగ్ మరియు పోలింగ్ పార్టీ మరియు పోల్ డే ఏర్పాటు, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించిన నోటిఫైడ్ వ్యయ పర్యవేక్షణ మరియు %ాఎజుజూ%, పోస్టల్ బ్యాలెట్, %జూాదీూ% మరియు లెక్కింపు అప్లికేషన్లు, %జుఎవీ-ఎూాూ%, లెక్కింపు మరియు ఫలితాల ప్రకటనతో సహా వివిధ %ు% అప్లికేషన్లు



తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
పోల్ డే ఏర్పాట్లపై నంద్యాల ఆర్డీఓ శ్రీనివాసులు, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణపై ఆత్మకూరులో ఆర్డీఓ ఎం. దాసు, ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కామేశ్వరరావు, ఐటీ సంబంధిత అంశాలపై డోన్ ఆర్డిఓ వెంకటరెడ్డి తదితరులు మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ ఈ శిక్షణ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ అధికారులు అన్ని కమిటీల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం.. ఒక గొప్ప అనుభూతినిచ్చింది.





## -ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 23:
గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం తన రాజకీయ జీవితంలో ఒక గొప్ప అద్భుతమైన అనుభూతినిచ్చిందని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి తెలిపారు. సోమవారం నంద్యాల పట్టణం 18వ వార్డులో స్థానిక కౌన్సిలర్ దేశం సులోచన, ఇంచార్జి దేశం సుధాకర్రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని ఎమ్మెల్యే అన్నారు. 221 రోజుల పాటు ఎండనకా, వాననకా, చలినిసైతం లెక్కచేయక ప్రజల్లో ఉంటూ, వారితో మమేకమై సమస్యలను తెలుసుకొంటూ వాటిని అక్కడికక్కడే పరిష్కరిస్తూ స్థానిక పరిస్థితులను అవగాహచేసుకుంటూ క్షేత్రస్థాయిలో, ప్రత్యక్షంగా తెలుసుకోవడం ఎంతో గొప్ప అవకాశం అని ఎమ్మెల్యే అన్నారు. సుదీర్ఘకాలంపాటు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం విశేషాలను, అనుభవాలను, చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ,భవిషత్తులో చేపట్టనున్న కార్యక్రమాలను ఎమ్మెల్యే వివరించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ప్రజాసమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రతి గడపకు ప్రభుత్వాన్ని తీసుకెళ్లే బృహత్తర కార్యక్రమం తన రాజకీయ జీవితంలో ఒక గొప్ప అనుభూతిని, ప్రజలతో ప్రత్యక్షంగా కలిసే అవకాశం కలిగించిందని అన్నారు. 221 రోజుల పాటుగా సుదీర్ఘ కాలంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా పట్టణంలోని 42 వార్డులు, రెండు మండలాలు, 91వేల815 ఇళ్లను చేరుకొని స్థానిక ప్రజలతో కలిసి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే స్థానికంగా నెలకొన్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, తెలుసుకొని వాటిని అక్కడికక్కడే పరిష్కరించే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా స్థానిక సచివాలయానికి 20లక్ష రూపాయల నిధులను కేటాయించి పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. నంద్యాల నియోజవర్గంలో 14కోట్ల 40లక్షల రూపాయలను అభివృద్ధి పనులకు కేటాయించామన్నారు. ప్రధానంగా పట్టణంలోని ఓల్డ్ టౌన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి అనేక అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. అలాగే నంద్యాల నియోజకవర్గ స్థాయిలో మెడికల్ కళాశాల, హాస్పెటల్ అభివృద్ధి, బాలికల జూనియర్ కళాశాల, ఐటీఐ కళాశాల, నాడునేడు క్రింద పాఠశాలలకు పునర్వైభవం, అర్బన్ హెల్త్ సెంటర్ లు ఇలా అనేక అభివృద్ధి చేశామన్నారు.గడపగడపకు మన ప్రభుత్వం ఒక గొప్ప కార్యక్రమం అన్నారు. ఒక రాజకీయ నాయకుడిగా తనకు కొత్త అనుభూతిని, అనుభవాన్ని కలిగించిందన్నారు. భవిషత్తులో మరింత రెట్టించిన ఉత్సాహంతో నంద్యాల నియోజకవర్గాన్ని, నంద్యాల జిల్లాను రాష్ట్రంలో దిబెస్టా నిలిచేందుకు కృషిచేస్తానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, గోవింద్ రెడ్డి, మోహన్ రెడ్డి ,రవికుమార్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నాగేశ్వరరావు, శేఖర్,
రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, రాష్ట్ర ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, నంద్యాల పట్టణ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, వైసీపీ కౌన్సిలర్స్ కృష్ణమోహన్, మురళి,కాలం బాషా, వైసిపి నాయకులు అమృతరాజ్ ,లక్ష్మీనారాయణ సాయిరాం రెడ్డి, జయప్రకాష్ కారు రవికుమార్, శంకర్ నాయక్, మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు

# జననీ జన్మబూమిశ్చ..!

(ఆధ్యాత్మికం )
అయోధ్య,జనవరి23 : అయోధ్య శ్రీరామచంద్రుడు తన ప్రతాపంతో లంకాధీశుని సంహరించాడు. భువిలోని ప్రజలూ, దివిలోని దేవతలూ కూడా సంతోషించారు, సంబరాలు చేసుకున్నారు. రావణాసురుడి లంక వైభవానికి లక్ష్మణాదులు సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. అప్పుడే లంకాధిపతిగా అభిషిక్తుడైన విభీషణుడు- లంకలో కొన్నాళ్లు విశ్రాంతి తీసుకుని వెళ్లమని శ్రీరాముణ్ణి అభ్యర్థించాడు. లక్ష్మణ, సుగ్రీవులు సహా అందరికీ అది ఆమోదయోగ్యం, ఆనందదాయకంగా తోచింది. కానీ జానకీనాథుడు ఆ విన్నపాల్ని సున్నితంగా తిరస్కరిస్తూ 'లక్ష్మణా! లంక ఎంత సువర్ణ మయమైనా, నాకు
మనస్కరించటం లేదు' అన్నాడు. అంతేకాదు 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ.. కన్నతల్లి, జన్మభూమి స్వర్గం కన్నా ఉన్నతమైనవి' అని స్పష్టం చేశాడు. ఆ జగదేకపతి శ్రీరాముడి జన్మభూమి మరేదో కాదు.. అయోధ్య అనే సుందర సుసంపన్న ప్రదేశం. నాటి త్రేతాయుగం నుంచి నేటి కలియుగం వరకు ఆ అయోధ్య అశేష జనవాహినికి పుణ్యస్థలం.తాను అవతరించినందుకే కాదు, అసమాన శౌర్య ప్రతాపాలకు, ఆధ్యాత్మిక అనుభూతులకు ఆలవాలమైనందుకే రామయ్యకు ఆ ప్రాంతమంటే అంత ప్రీతి. రఘురాముడికి ప్రాణప్రదమైన అయోధ్యలో, ఆ దాశరథి పేరిట నిర్మించిన మందిరంలో, ఆ దివ్య మూర్తికి నిన్నటి రోజు ప్రాణప్రతిష్ఠ జరిగినందుకు అశేష రామభక్తులకు మహా ఆనందదాయకం.

# ఆత్మగౌరవ యాత్ర విజయవంతం చేయండి.

## -స్థానికేతరుల అనరాని మాటలకు మనోవేదన కలిగింది.

## -సమయం ఆసన్నమైంది..స్థానికులు ఆలోచించి మేల్కొనండి.

## - జెడ్.పి. టిసి.గోపవరం గోకుల కృష్ణారెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 23



నంద్యాల పట్టణంలో జరిగే స్థానికుల ఆత్మ గౌరవ యాత్ర విజయవంతం చేయాలని జెడ్.పి. టిసి గోపవరం గోకుల కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.స్థానిక ఇంద్రప్రస్థ హొటల్ లో పాత్రికేయుల సమావేశంలో స్థానికేతరులు పెడుతున్న ఇబ్బందులపై ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికుల ఆత్మగౌరవం ఇబ్బంది కల్గించడంతో వచ్చిన స్ఫూర్తి తో స్థానిక ఆత్మ గౌరవ యాత్ర ను చేపట్టామని అన్నారు.రాజకీయంగా,పెద్ద కుటుంభం నుంచి వచ్చినా స్థానికేతరులు అందరి సమక్షంలో హేళన చేయడంతో బాధ,మనోవేదనకు గురయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు.వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఎంతో చేసిందని అన్నారు.వైయస్ కుటుంభం పై వున్న ప్రేమ,అభిమానంతో స్థానికేతరులను బుజాలపై ఎత్తుకొని విజయానికి కృషి చేశానని అన్నారు.రాజకీయం చేయాలని ఉద్దేశం లేదు,స్థానికులకు విలువ వుండాలని చేస్తున్నానని పేర్కొన్నారు.స్థానికులు అందరి ముందు హేళన చేశారు,అధిష్టానం సర్దుకొని పోవాలని చెప్పడంతో ఇన్నాళ్లు ఓపికపట్టి ఉన్నానని అన్నారు.స్థానికులు రోజు,రోజు ఇబ్బందులు పడుతున్నారు,ధైర్యంగా ముందుకు రాకపోవడంతో ప్రజల్లో మనో బలాన్ని నింపడానికి ఆత్మ గౌరవ యాత్ర ను చేపట్టామని అన్నారు.ఆంజనేయస్వామి దేవాలయం నుంచి గాంధీ చౌక్,ఆత్మకూరు బస్టాండ్,శ్రీనివాస నగర్,సంజీవ నగర్ గేటు మీదుగా యాత్ర సాగుతుందని అన్నారు.రాబోయే రోజుల్లో ఒక ప్రణాళిక ప్రకారం అన్ని విషయాలు బయటపెడతానని అన్నారు.అధిష్టానం నా గురించి ఆలోచిస్తుందని,స్థానికులకు గౌరవం ఇస్తుందని ఆశిస్తున్నానని అన్నారు.



# మాజి ఎమ్మెల్యే భూమా ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 23:
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనాయకులు శ్రీ నారా లోకేష్ జన్మదినం సంధర్బంగా నంద్యాల నియోజకవర్గ టీడీపీ మాజీ భూమా బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద నంద్యాల పట్టణ,మండల,గ్రామ నాయకులు,కార్యకర్తలు,అభిమానుల మధ్య భూమా బ్రహ్మానంద రెడ్డి కేక్ కట్ చేసి లోకేష్ బాబు పుట్టినరోజు వేడుక ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బాలీశ్వర రెడ్డి,గౌస్ భాయ్, ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ మహబూబ్ వలి,మండల కన్వీనర్లు గురునాధ్ రెడ్డి,చంద్ర శేఖర్ రెడ్డి,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి మనోహర్ రెడ్డి,నంద్యాల మైనారిటీ కార్యదర్శి మస్తాన్ బాబా,వార్డ్ ఇంఛార్జిలు జియా భాయ్,వారీష్,గోల్డ్ అమీర్,చిలకల సుబ్బారాయుడు,దూదేకుల దస్తగిరి,హుస్సేన్,నాగేశ్వర గౌడ్,వేణు గోపాల్,అరవేటి రవి కుమార్,రాంపల్లె రామిరెడ్డి,కమల్ బాషా,గుర్రం లక్ష్మీ,నసీర బేగం,భారతి,నగరత్నమ్మ,పఠాన్ మున్న ఖాన్,రాజ శేఖర్,మంజుల సుబ్బారాయుడు,మంజుల వెంకట స్వామి,గుద్దేటి వెంకటేశ్వర్లు,రామయ్య,సుంకన్న,మద్దిలేటి,సంపాంగి రామకృష్ణ,బుజ్జి (శ్రీనివాసులు),ఐ టీడీపీ బాబా ఫాక్రుద్దీన్,కోమలి మధు సుధన్ రెడ్డి,శ్రీనివాసులు,ఉస్మాన్ భాయ్,నగులవరం నాగేశ్వరరావు,నబి రసూల్, సునీల్,దేవదాసు గ్రామ నాయకులు మిట్నాల రవి బాబు,అలీ బాషా,కాశన్న,మద్దిలేటి రెడ్డి,ఆదినారాయణ,హుస్సేన్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి,గుండి చెన్నయ్య,జయంత్ రెడ్డి,పిడతాల విశ్వనాధ రెడ్డి,నరేంద్ర రెడ్డి,నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఫిరోజ్ ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 23:
వచ్చే సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి ఫిరోజ్ అన్నారుటీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ (41) వ జన్మదిన వేడుకలను మంగళవారం తమ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పాదయాత్ర చేసి అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకుని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్న నారా లోకేష్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల ఆధ్వర్యంలో దివ్యాంగులకు దుప్పట్ల పంపిణీ.

## -నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారతదేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్న రోటరీ క్లబ్ సభ్యులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 23:



నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని నంద్యాల పట్టణంలోని జగజ్జనని ఏరియాలో ఉన్న డిజేబుల్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ కు నివాళులు అర్పించడం జరిగిందని రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల అధ్యక్షులు దండే దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులకు రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల తరపున 30 బెడ్ షీట్స్ అందించడం జరిగిందని, భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో ముఖ్య భూమిక పోషించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినం రోజున చలికాలాన్ని దృష్టిలో ఉంచుకుని దివ్యాంగులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేయడం ఆనందదాయకమని తెలిపారు. ఈ సందర్భంగా డిజేబుల్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మస్తాన్ వలి రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎస్ ప్రసాద్ రెడ్డి, డిజేబుల్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మస్తాన్ వలి, కార్యదర్శి ఎల్లయ్య, కిరణ్ కుమార్, దివ్యాంగులు పాల్గొన్నారు.

# నాగుల కట్ట దేవాలయం అభివృద్ధికి లక్ష విరాళం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 23:
నంద్యాల పట్టణం రైల్వే స్టేషన్ సమీపంలో నీ నాగుల కట్ట దేవాలయం కు లక్ష విరాళాన్ని ఆర్యవైశ్య యువ రాజకీయ నాయకులు గోల్ల రాజేష్ అందించారు.అవధూత కాశి రెడ్డి నాయన స్పూర్తితో రైల్వే స్టేషన్ సమీపంలో నాగుల కట్టను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ నాగుల కట్ట అభివృద్ధికి తన వంతు సహాయంగా లక్ష రూపాయల విరాళాన్ని అందించానని అన్నారు.పట్టణంలో ఇంకా కొన్ని సేవాకార్యక్రమాలు దేవుడి దయతో చేస్తానని పేర్కొన్నారు.నాగుల కట్ట నిర్వాహకులకు విరాళాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



# నేతాజి సుభాష్ చంద్రబోస్ సేవలు చిరస్మరణీయం.

## నంద్యాల నియోజకవర్గం బిజెపి కన్వీనర్ అభిరుచి మధు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 23:
జనవరి 23 న స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నంద్యాల భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు ఆధ్వర్యంలో అధ్యక్షతన మన దేశ స్వాతంత్ర్యసమరయోధులు నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి అలాగే పేదవాళ్లకు పండ్లు ఇవ్వడం ఘణంగా జయంతి ని నిర్వహించడం జరిగినది వారిని స్మరించుకున్నారు. మన దేశానికి వారు చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.
ఈ కార్యక్రమంలో నంద్యాల బిజెపి నాయకులు గంగాధర్ పట్టణ అధ్యక్షులు కసెట్టి చంద్ర శివ సాయి ఉపేంద్ర నాథ్ రెడ్డి లక్ష్మి రెడ్డి గోస్పాడు మండలం అధ్యక్షుడు మధు గోపాల్ నక్క నగేష్ ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రమల బాలమని మహిళ నాయకురాలు స్వాతి కిసాన్ మోర్చ మద్దిలేటి మైనార్టీ నాయకులు ముక్తార్ భాష బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగ నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు మాట్లాడుతూ ..
మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరూ
భారతమాత కన్నవీరులలో నేతాజీ ఒకరు.
ఈయన జన్మదినాన్ని “దేశ్ ప్రేమ్ దివస్ “గా జరుపుకుంటాము.
బ్రిటీష్ కబంధ హస్తాల నుంచి మాతృభూమిని విముక్తం చేసే దిశగా భారత స్వరాజ్య సంగ్రామంలో నేతాజీ పోషించిన పాత్రకు యావత్ మన భారత జాతి వారికి రుణపడి ఉందని శివ శంకర్ మాట్లాడుతూ
నేతాజీ సుభాష్ చంద్రబోస్ జనవరి 23, 1897 జన్మించారు. గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు. మన భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో సుభాష్ చంద్ర బోస్ స్థానము మరువలేనిది. ఒకవైపు అహింసావాదంతోనే
స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తుంటే బోస్ మాత్రం ఆయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి అది ఆచరణలో పెట్టిన మహనీయుడు. బ్రిటిష్ వారి మీద పోరాడినందుకు చాలా సార్లు ఆంగ్లేయులచే కారాగారంలో నిర్బంధించబడ్డాడు. బర్మాలో భారత జాతీయ సైన్యం పాల్గొన్న ర్యాలీలో ఆయన చేసిన వ్యాఖ్యలు చాలా ఉత్తేజ పూరితమైనవి. వీటిలో చాలా ప్రసిద్ధి గాంచింది.“మీ రక్తాన్ని ధారపోయండి.. మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను”.ఈ ర్యాలీలో భారత ప్రజలను బ్రిటిష్ ప్రభుత్వ వ్యతిరేక పోరాటంలో తమతో పాటు చేరమని పిలుపునిచ్చాడు. హిందీలో సాగిన ఈ ప్రసంగం ఆద్యంతం ఉత్తేజ భరితంగా సాగింది. మన భారత ప్రజల్లో ధైర్యాన్ని నింపిన స్వాతంత్ర్య పోరాట యోధులు మన బోస్.అట్టి ముద్దుబిడ్డ మన దేశంలో జన్మించడం మన భారతీయుల అదృష్టం.ఆయన 18 ఆగస్టు, 1945 లో తాను ప్రయాణిస్తున్న విమానంతో సహా అదృశ్యం అయ్యారు. మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను,శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని అభిరుచి మధు కోరారు.

# అధికారం కోల్పోయాక అమరులపై ప్రేమ

### - త్యాగాలు చేసిన వారికి టిక్కెట్లు ఇస్తారా

హైదరాబాద్,జనవరి23
అధికారం కోల్పోయాక కార్యకర్తలు గుర్తొచ్చారా అంటూ బీఆర్ఎస్‌ను బీజేపీ నేత రఘునందనరావు ఎద్దేవా చేశారు. త్యాగం చేసిన కుటుంబాలకు సీట్ల అవకాశం ఇస్తామని చెప్పే దమ్ము, ధైర్యం బీఆర్ఎస్‌కు ఉందా అని నిలదీశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఉద్యమకారులకు సీట్లు ఇస్తామంటోన్న కేటీఆర్.. మాటను నిలబెట్టుకోవాలన్నారు. శంకరమ్మ విషయంలో తమరు ఇచ్చిన మాట గుర్తు లేదా అని ప్రశ్నించారు. అమరవీరుల స్తూపం వద్ద ముక్కు నేలకు రాసి అసలైన ఉద్యమకారులకు అవకాశం ఇస్తామని ప్రమాణం చేయాలన్నారు. మల్లన్న సాగర్, పోచమ్మసాగర్‌తో బీఆర్ఎస్ వందల కోట్లు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. పొత్తు కుదరదని మోదీ చెప్పిన రోజే.. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య తెగదెంపులు అయ్యాయన్నారు. తెలంగాణా సమాజం అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టారన్నారు. ఎంఐఎంతో నిన్నటి వరకు పొత్తు పెట్టుకుంది బీఆర్ఎస్ అని.. అదే ఎంఐఎంతో ఇప్పుడు కాంగ్రెస్ దోస్తీ చేస్తుందన్నారు. అప్పనంగా ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడికి భూములు అప్పగించి అధ్యక్షుడిని చేశారన్నారు. కవితకు సీటు ఇస్తారా?.. ఇవ్వరా? అసలు కవిత బీఆర్ఎస్‌లో ఉందా లేదా? అని ప్రశ్నించారు. మొదట శంకరమ్మ, ఎర్రోళ్ల శ్రీనివాస్ లాంటి వాళ్లకు సీట్లు ఇవ్వాలని రఘునందనరావు హితవుపలికారు. ఉద్యమకారులకు సీట్లు ఇస్తామంటోన్న కేటీఆర్..శంకరమ్మ విషయంలో మీరు ఇచ్చిన మాట గుర్తు లేదా అని నిలదీశారు. తెలంగాణా సమాజం అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టి్రని అన్నారు. ఎంఐఎంతో నిన్నటివరకు పొత్తు పెట్టుకుంది బీఆర్ఎస్..అదే ఎంఐఎంతో ఇప్పుడు కాంగ్రెస్ దోస్తీ చేస్తుందని చెప్పారు. అప్పనంగా ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడికి భూములు అప్పగించారని విమర్శించారు.

# వైసిపి అక్రమాలపై పోరు

కడప,జనవరి23 :
రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరించి 2024లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యమని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి అన్నారు.పేద మధ్యతరగతి ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలను పెంచి నడ్డి విరుస్తుందన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగస్తులకు సక్రమంగా జీతాలు ఇవ్వకుండా అడ్డుకోవడం ఒకవైపు, మరోవైపు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం వైసీపీ పరాకాష్టకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమమును జయప్రదం చేయడం లక్ష్యంగా టిడిపి కార్యకర్తలు పనిచేయాలన్నారు.

# లోకేశ్‌కు పవన్ జన్మదిన శుభాకాంక్షలు

అమరావతి,జనవరి23 :
టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు జనసేన అధినేత పవన్ కల్యాణ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పాదయాత్ర చేపట్టి ప్రజలతో మమేకం కావడంలో లోకేష్ తనదైన పంథాను అనుసరించారన్నారు. ప్రజా సమస్యలు చూస్తూ, రాజకీయ ఒత్తిళ్లతో సామాన్యులు ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారో స్వయంగా తెలుసుకున్నారన్నారు. లోకేష్‌కు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సంతోషాలను అందించాలని కోరుకుంటున్నట్టు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# మీ బిడ్డకు ప్రజలే స్టార్ క్యాంపెయిన్లు- సీఎం జగన్

దేశ చరిత్రలో ఎక్కడా కూడా జరగని విధంగా రాష్ట్రంలో ఎప్పుడూ చూడని విధంగా ఆధునిక దశాబ్ధ మహిళా మన రాష్ట్రం నుంచి వచ్చేలా ఈ ప్రభుత్వం అడుగులు వేసిందని సీఎం అన్నారు. మహిళా సాధికారతకు దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా 56 నెలల్లో మన ప్రబుత్వం అడుగులు వేసిందని తెలిపారు. అర్హత మాత్రమే ప్రమాణికంగా తీసుకుంటూ..ఎక్కడా వివక్షకు చోటు లేకుండా ఈ రోజు ప్రతి పథకం కూడా మన రాష్ట్రంలో అమలు చేస్తున్నాని చెప్పారు.
“ఈ రోజు రాష్ట్రంలో 6 వేల పొదుపు సంఘాలకు రుణాలు మాఫీ చేస్తున్నాం. ఈ ఒక్క పథకానికే 25,570 కోట్లు ఖర్చు చేశాం. ఇప్పటికే మూడు ధపాల్లో రూ.19170 కోట్లు ఇచ్చాం. నాలుగో ధపా ఈ రోజు ఇచ్చేది కలిపితే రూ.25570 కోట్లు నేరుగా నా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేశాం. ఎక్కడా ఎవరూ లంచాలు అడగడం లేదు. వివక్ష లేదు. ఈ 56 నెలల కాలంలోనే అక్కచెల్లెమ్మల చేయ్యి పట్టుకుని నడిపిస్తు రూ.4690 కోట్లు సున్నా వడ్డీ కింద నేరుగా ఇచ్చాం. వాళ్ల కాళ్ల మీద నిలబడేలా వైయస్ఆర్ సున్నా వడ్డీ, వైయస్ఆర్ ఆసరా తీసుకుంటే రూ.31 వేల కోట్లు నేరుగా ఇవ్వగలిగానని చెప్పడానికి గర్వపడుతున్నాను” అని సీఎం అన్నారు.
నేడు విడుదల చేస్తున్న డబ్బు కలిపి రూ.2.53 లక్షల కోట్లు నేరుగా ఈ 56 నెలల పాలనలో అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేశామని సీఎం తిలిపారు. వివక్ష లేకుండా అందించామని గర్వంగా చెబుతున్నానని, ఇది కూడా ఒక రికార్డేనని, గతంలో ఎప్పుడు జరగలేదని, మీ బిడ్డ పాలనలోనే ఇది జరుగుతుందని స్ఫష్టం చేశారు.
గతంలో ఏ పథకం కావాలన్నా మీరు ఏ పార్టీ అని అడిగేవారని, జన్మభూమి కమిటీ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి దాకా గతంలో లంచాలు పోయేవని, ఈ రోజు కులం, మతం, పార్టీ, వర్గం చూడటం లేదని, మన పార్టీకి ఓటు వేయకపోయినా ఎక్కడా లంచాలు, వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. అక్కచెల్లెమ్మలపై ఇంత బాధ్యతగా, మమకారం చూపుతున్న ప్రభుత్వం మనదేనని ఉద్ఘాటించారు.. అక్కచెల్లెమ్మల ప్రభుత్వంగా మీ బిడ్డ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ఏం చేశామంటే..ఈ 56 నెలల పాలనలోనే జగనన్న అమ్మ ఒడి పథకం కింద రూ.26,067 కోట్లు ఖర్చు చేశ్శామని, వైయస్ఆర్ ఆసరా ద్వారా 79 లక్షల పొదుపు సంఘాల మహిళలకు మేలు చేస్తూ..రూ.25,570 కోట్లు ఇవ్వడం జరిగిందాని, వైయస్ఆర్ చేయూత పథకం ద్వారా ఏకంగా 31.27 లక్షల మంది మహిళలకు రూ.14,129 కోట్లు ఇచ్చామని, 31 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడమే కాకుండా అందులో 27 లక్షల ఇళ్ల నిర్మాణాలు చేపట్టామని, ఈ కడుతున్న ఇళ్లు రూ.2.70 లక్షలతో నిర్మిస్తున్నామని, ఒక్కో ఇంటి విలువ రూ.5 లక్షల నుంచి 25 లక్షల ఆస్తి ఉంటుందని తెలిపారు. ఇంకా సున్నా వడ్డీ కింద అక్కచెల్లెమ్మలకు ఏకంగా 1.05 కోట్ల మందికి రూ.4968 కోట్లు ఇచ్చామని,
25.45 లక్షల మంది తల్లులకు మంచి జరిగిస్తూ వారి పిల్లలకు విద్యా దీవెన కింద రూ.11,900 కోట్లు ఇస్తే, వసతి దీవెన కింద మరో రూ.4,275 కోట్లు నా అక్కచెల్లెమ్మలకు మంచి జరిగిస్తూ పిల్లల చదువుల కోసం ఖర్చు చేశామని చెప్పారు. అంతేకాకుండా కాపు నేస్తం కింద రూ. 2,028 కోట్లు, ఈబీసీ నేస్తం కింద మరో రూ.1257 కోట్లు అందించామని,పేదల పింఛన్ 64.30 లక్షల మంది అందుకుంటున్నారని, ఏ ఒక్కరూ కూడా రోడ్డు మీదకు రావాల్సిన అవసరం లేకుండా పొద్దునే గుడ్ మార్నింగ్ చెబుతూ చిరునవ్వుతో వాలంటీర్ ఇంటికి వచ్చి పింఛన్ సొమ్ము చేతుల్లో పెడుతున్నారని, చిరువ్యాపారాలు చేసుకుంటున్న నా అక్కచెల్లెమ్మలకు మంచి జరగాలని చెప్పి జగనన్న తోడు కార్యక్రమం ద్వారా వడ్డీని రుణాలు రూ.2610 కోట్లు, చేదోడు ద్వారా రూ.404 కోట్లు ఖర్చు చేశాం వివరిస్తూ ఇదంతా మీ బిడ్డ ప్రభుత్వంలోనే జరుగుతోందని చెప్పారు. పూర్తిగా చెప్పాలంటే 56 నెలల్లో పింఛన్ల కోసం అక్షరాల రూ.84,730 కోట్లు ఖర్చు చేశామని, ఇందులో రూ.56 వేల కోట్లు కేవలం నా అవ్వలు, అక్కచెల్లెమ్మలకే ఖర్చు చేశామని ఆనందం వ్యక్తం చేశారు.
“ఇన్ని కార్యక్రమాలు గతంలో ఎందుకు లేవు. అక్కచెల్లెమ్మలను పట్టించుకున్న నాథుడే లేడు. వారి పిల్లల చదువుల గురించి ఎవరైనా పట్టించుకున్నారా?. కారణం ఏంటంటే..గతంలో కూడా ఒక పాలన ఉండేది. అప్పుడు కూడా ఇదే రాష్ట్రం, ఇదే బడ్జెట్. మారిందల్లా కేవలం ముఖ్యమంత్రి మాత్రమే. అప్పుల గ్రోత్ రేట్ చూస్తే మీ బిడ్డ ప్రభుత్వంలో గ్రోత్ రేట్ తక్కువే.. కారణం ఒక్కటే గతంలో దోచుకో..పంచుకో..తినుకో..ఈ రోజు మీ బిడ్డ ప్రభుత్వంలో బటన్ నొక్కుతున్నాను” అని సీఎం అన్నారు.
వైయస్ఆర్ ఆసరా నాలుగో విడత వచ్చే 14 రోజుల పాటు ఫిబ్రవరి 5 వరకు పండుగ వాతావరణంలో పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు అందించే కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందని సీఎం తెలిపారు. ఇందులో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాలు పంచుకుంటారని సీఎం అన్నారు. ప్రజల సంతోషాలతో అందరూ ఏకమవుతారని, గ్రామ సచివాలయాల్లో అక్కచెల్లెమ్మలకు మైక్‌లు ఇచ్చి ఏ రకంగా మహిళా సాధికారత జరిగిందన్న కథలు రాష్ట్రానికే కాదు..దేశానికి కూడా వినిపించాలని సీఎం పిలుపునిచ్చారు.
ఈ రాష్ట్రంలో అక్షరాల వైయస్ఆర్ ఆసరా, వైయస్ఆర్ చేయూత, అమ్మ ఒడి, వైయస్ఆర్ సున్నా వడ్డీ కార్యక్రమాల ద్వారా ఎంత మంచి జరిగిందని ఆలోచన చేస్తే..చంద్రబాబు 2014కు ముందు రుణాలు మాఫీ చేస్తానని మేనిఫెస్టోలో చెప్పారని, చంద్రబాబుకు ఓట్లు వేస్తే గెలిచిన తరువాత మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేశారని, రుణమాఫీ మాట గాలికి వదిలేశారని, సున్నా వడ్డీని రద్దు చేశారని గుర్తి చేశారు. అప్పట్లో రూ.14210 కోట్ల రుణాలు తడిసి మోపెడై వడ్డీలు, చక్రవడ్డీలుగా మారాయని, చంద్రబాబు మోసాలతో పొదుపు సంఘాలు ఏ, బీ గ్రేడ్ నుంచి ఏకంగా 19 శాతానికి పడిపోయాయని, ఈ రోజు అవే సంఘాలు తలెత్తుకుని నిలబడ్డాయని ఈ రోజు 91 శాతం ఏ, బీ గ్రేడ్‌లో ఉన్నాయని, చంద్రబాబు పాలనలో పొదుపు సంఘాలు ఎన్‌పీఏలుగా మిగిలిపోయాయని ఎద్దేవా చేశారు. ఈ 56 నెలల మీ బిడ్డ పాలనలో రుణాల రికవరీ 99 శాతంతో పొదుపు సంఘాలు మెరుగ్గా ఉన్నాయని, అక్కచెల్లెమ్మల సాధికారతకు మన ప్రభుత్వం ఎంతగా నిలబడిందో గమనించాలని కోరారు. మహిళా సాధికారత దిశగా అడుగులు వేశామని అన్నారు. ఎప్పుడు జరగని విధంగా అక్కచెల్లెమ్మలకు నామినెటెడ్ పదవులు, పనుల్లో 50 శాతం రిజర్వేషన్లు ఇస్తూ ఏకంగా చట్టం చేశామని, ఇది మీ బిడ్డ పాలనలోనే జరిగిందని దేశ చరిత్రలో ఎప్పుడు జరగని విధంగా అక్కచెల్లెమ్మల భద్రతపై ధ్యాస పెట్టింది మీ బిడ్డ పాలనలోనే జరిగిందని పేర్కొన్నారు.
ఇంత మంచి చేసినా కూడా ఏమీ చేయని వారికి, చెడు మాత్రం చేసిన చరిత్ర ఉన్న చంద్రబాబుకు, ఆయన ఎల్లోమీడియాకు, ఆయన గజదొంగల ముఠాకు మంచి చేసిన చరిత్ర లేదని, ఎప్పుడు మోసాలేనని దుయ్యబట్టారు. చంద్రబాబుకు తోడు పచ్చ మీడియా, వీరందరికీ ఒక దత్తపుత్రుడు తోడని ఇటువంటి వారికి రోజు సమాధానం ఇచ్చుకోవాల్సి వస్తోందని, నిజంగా ఇది కలికాలమేనని పేర్కొన్నారు.
ఏ మంచి చేయకపోయినా, ఏ పథకాలు అమలు చేయకపోయినా కూడా, చంద్రబాబుకు స్టార్ క్యాంపెయినర్లు చాలా మంది ఉన్నారని చంద్రబాబును భుజాన ఎత్తుకుని మోసే ముఠా చాలా మంది ఉన్నారని సీఎం ఎద్దేవా చేశారు. వాళ్లు పక్క రాష్ట్రంలో ఉంటారని.. వాళ్ల ఇళ్లు పక్క రాష్ట్రంలో ఉంటాయని, పక్క రాష్ట్రంలో పర్మినెంట్ రిసిడెంట్ ఉన్న చంద్రబాబు దత్తపుత్రుడు, చంద్రబాబు వదిన మరో స్టార్ క్యాంపెయినర్ అని, పక్క పార్టీలోకి వెళ్లిన మరో స్టార్ క్యాంపెయినర్, ముగ్గురు మీడియా అధిపతులు పక్క రాష్ట్రంలో ఉంటారని వీళ్లందరూ కూడా చంద్రబాబుకు స్టార్ క్యాంపెయినర్లేనని.. వీరు కాకుండా రాష్ట్రాన్ని విడగొట్టిన పార్టీలోకి ప్రవేశించిన చంద్రబాబు అభిమాన సంఘమంతా కూడా జాకీ పెట్టి ఎత్తేందుకు ఇంకొంత మంది స్టార్ క్యాంపెయినర్లు చంద్రబాబుకు తోడుగా ఉన్నారని సీఎం జగన్ మండిపడ్డారు. బీజేపీలో తాత్కాలికంగా తలదాచుకున్నా పసుపు కమలాలు ఇంకొంత మంది స్టార్ క్యాంపెయినర్లుగా ఉన్నారని,
అమరావతిలో బాబు భూములకు బినామీలు ఉన్నట్లు..మనషుల్లోనూ, ఇతర పార్టీల్లోనూ కూడా రకరకాల రూపాల్లో బినామీలుగా చంద్రబాబుకు స్టార్ క్యాంపెయినర్లుగా కనిపిస్తారని, టీవీల్లో విశ్లేషకుల పేరుతో కనిపిస్తారని, మేధావుల పేరుతో వేదికల్లో కనిపిస్తారని వీళ్లందరూ కూడా బాబు కోసం పని చేస్తారని దానికి ..కారణం దోచుకోవడం, పంచుకోవడంలో వీళ్లందరూ కూడా భాగస్వాములేనని అన్నారు.
“ప్రజలకు ఏ మంచి చేయని వారికి, ప్రజలకు మోసం చేసిన వారికి ఇంత మంది స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారు కానీ ప్రతి పేద ఇంటికి అభివృద్ధి ఫలాలు అందించిన మీ బిడ్డకు, మంచి చేసిన మీ బిడ్డకు ఎలాంటి స్టార్ క్యాంపెయినర్లు లేరు. కానీ మీ బిడ్డ వీళ్లందరినీ నమ్ముకోలేదు. వీళ్లందరికీ కూడా గట్టిగా చెప్పాలనుకుంటున్నారు. వీళ్లందరి కంటే ఎక్కువగా నాకు స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారని గట్టిగా చెబుతున్నాను. ఎవరో తెలుసా మీ బిడ్డ స్టార్ క్యాంపెయినర్లు మీరే. జెండాలు జత కట్టడమే వారి ఎజెండా..జనం గుండెల్లో గుడి కట్టడమే మీ జగన్ ఎజెండా. కాబట్టే వారికి భిన్నంగా నాకున్నంత మంది స్టార్ క్యాంపెయినర్లు దేశ చరిత్రలోనే కాదు..రాజకీయ చరిత్రలో ఎవరికి ఉండరు. మీఇంట్లో మంచి జరిగి ఉంటే మాత్రం మీరే మీ బిడ్డకు స్టార్ క్యాంపెయినర్లుగా రండి అని మిమ్మల్ని కోరుతున్నాను” అని సీఎం తెలిపారు.
మీ బిడ్డకు మీరే సైనికుల్లా నిలబడాలని, జరుగబోయే కురుక్షేత్ర సంగ్రామంలో మనం వేసే ఓటు ..మనం నొక్కే బటన్ ఎందుకు నొక్కుతున్నామో మనసులో పెట్టుకోండని సూచించారు. మీరు వేసే ఓటు ఒక్క జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవడమే కాదు..ఆ పేద కుటుంబం ఆ పేదరికం నుంచి బయట పడాలంటే జగన్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చుంటేనే అది జరుగుతుందని మనసులో ఉంచుకోమని కచ్చితంగా మరిచిపోవద్దని సీఎం కోరారు.